PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 119 | 13 గురువారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల:

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

## చంద్రబాబు విజనరీ లీడర్

### ఎంపి కలిశెట్టితో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,ఆగస్ట్12(ప్రజా సీమ)



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసల జల్లు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని.. అభివృద్ధికి అసలైన చిరునామా అంటూ కొనియాడారు. ఏ పని చేపట్టినా అద్భుతంగా చేయడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. నిరంతర శ్రమ, దార్శనికత కలిగిన చంద్రబాబు.. నిజమైన అభివృద్ధికి చిరునామాటేబుల్ బుక్‌ను ఎంపీ అందజేశారు. పుస్తకంలోని ఫొటోలను ముర్ము ఆసక్తిగా తిలకించారు ఈ సందర్భంగానే ఏపీ సీఎంపై ప్రశంసల జల్లు కురిపించారు. అంతేకాకుండా, 'అప్పలనాయుడిని చూస్తుంటే నన్ను నేను చూసుకున్నట్లే ఉంది' అని రాష్ట్రపతి అన్నారు. పార్లమెంట్‌కు సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరుపై ఎంపీని ద్రౌపది ముర్ము అభినందించారు.




# మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

### ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ



భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగాఅవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

## ఉప్పాడ తీరానికి రక్షణ కవచం..

### పవన్ సమక్షంలో మద్రాస్ ఐఐటీతో ఒప్పందం

### ఉప్పాడ తీరంలో సముద్రపు కోతకు చెక్

### పవన్ కల్యాణ్ చొరవతో రంగంలోకి మద్రాస్ ఐఐటీ

కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న సముద్ర కోత సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. తీవ్రమైన కోత కారణంగా దెబ్బతింటున్న ఈ తీరాన్ని పరిరక్షించేందుకు ప్రతిష్ఠాత్మక ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో బుధవారం మంగళగిరిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ప్రాజెక్టు కింద రూ. 323 కోట్ల వ్యయంతో ఉప్పాడ తీరంలో రక్షణ గోడ నిర్మించనున్నారు. కేంద్ర ప్రభుత్వ విపత్తు నిర్వహణ నిధి (ఎన్డీఎంఎఫ్) ఆమోదంతో చేపట్టనున్న ఈ పనులకు ఐఐటీ మద్రాస్ సాంకేతిక సారథ్యం వహించనుంది. రక్షణ గోడకు అవసరమైన డిజైన్, సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) రూపకల్పనతో పాటు, నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యతలను కూడా ఐఐటీ నిపుణులే చూడనున్నారు.



## మహారాష్ట్ర సిఎస్‌తో సంజయ్ జాజు భేటీ

### తెలంగాణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చ

హైదరాబాద్,ఆగస్ట్12:ప్రజాసీమ



తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బుధవారం ముంబైలో మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి ప్రగతి, 'రైజింగ్ తెలంగాణ?2047' విజన్ తదితర అంశాలను వివరించారు.

...మిగతా 2 లో...

## చంద్రబాబు ఒక విజనరీ లీడర్: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### నిజమైన అభివృద్ధికి చంద్రబాబు చిరునామా అన్న ద్రౌపది ముర్ము

### ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంస

### రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారన్న రాష్ట్రపతి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా దక్షతపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని కొనియాడిన ఆమె... రాష్ట్రంలో నిజమైన అభివృద్ధికి ఆయనే అసలైన చిరునామా అని స్పష్టం చేశారు. సాంకేతికత, పాలన, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేపట్టిన సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో కొత్తపేట విద్యార్థి ప్రతిభ

### ఓపెన్ కేటగిరీలో గంగ చరణ్‌రెడ్డి ఎంపిక.. ఏటా రూ.12 వేల స్కాలర్‌షిప్

పుల్లంపేట,

ప్రజాసీమ న్యూస్:

ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) రాష్ట్ర స్థాయి పరీక్ష ఫలితాల్లో పుల్లంపేట మండలం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టి.ఎ. గంగ చరణ్‌రెడ్డి ఓపెన్ కేటగిరీలో ఎంపికయ్యాడు. ఎన్ఎంఎంఎస్ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థికి ప్రభుత్వం నుంచి ప్రతి సంవత్సరం రూ. 12 వేల స్కాలర్‌షిప్ అందుతుంది. ఈ స్కాలర్‌షిప్ ఇంటర్మీడియట్ విద్య పూర్తయ్యే వరకు కొనసాగుతుంది. చి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

● వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం

హైదరాబాద్,ఆగస్ట్12(ప్రజా సీమ)



తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నరవుతామని తెలిపారు. నీటీ వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొ న్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు.

## ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారు..

### నాణేనికి మరో వైపు చూపిస్తా: జగన్



శాసనమండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఎమ్మెల్సీలకు సూచనఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుల సమస్యలపై గళమెత్తాలని ఆదేశంప్రజా సమస్యలను మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళతానన్న జగన్‌ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా తమ గొంతు నొక్కేందుకే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపించారు. శాసనసభను దాదాపు రెండేళ్లుగా బహిష్కరిస్తున్నప్పటికీ, శాసనమండలి వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన పార్టీ ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 17 నుంచి ప్రారంభం కానున్నమీడియా ద్వారానే ప్రజల దృష్టికి తీసుకెళ్లి నాణేనికి మరోవైపు చూపిస్తానని స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీకి ఉన్న బలాన్ని ఉపయోగించుకుని ప్రజావాణిని బలంగా వినిపించాలని జగన్ సూచించారు. "గత 74 రోజులుగా డీఎస్సీ కుంభకోణంపై 10 రకాల నిరసనలు చేపట్టాం. పేపర్ లీకేజీ, ఔట్‌సోర్సింగ్ కుంభకోణాలు, స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు, ప్రభుత్వ ఉత్తర్వుల మార్పు వంటి అంశాలను ఆధారాలతో సహా బయటపెట్టాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రమేయంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశాం" అని జగన్ వివరించారు.

ప్రజాసీమ

# మహిళా బిల్లు ముద్దు.. డీలిమిటేషన్ వద్దు

మొదటిపేజీ తరువాయి

లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్‌కు తాము అంగీకరించేదే లేదని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్న తమిళనాడుకు డీలిమిటేషన్‌తో నష్టం జరుగు తుందని అన్నారు. జనాభా ఆధారంగా నియోజకవర్గ పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలన్నిటికీ నష్టమని చెప్పారు. ఈ తీర్మానంలో సీఎం విజయ్ మొత్తం మూడు డిమాండ్స్‌ను కేంద్రం ముందుంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్యను ఎప్పటికీ 543 వద్ద స్తంభింపజేయాలని అన్నారు. రాష్ట్రాలకు ప్రస్తుతమున్న ఎంపీ సీట్ల సంఖ్యను శాశ్వతం చేయాలని అన్నారు. రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని అన్నారు. నియోజకర్గాల పునర్ వ్యవస్థీకరణ కోసం కేంద్రం తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకించింది. అదే సమయంలో మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఇచ్చింది. ప్రస్తుతమున్న 543 సీట్లతోనే దానిని అమలు చేయాలని విజయ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేశాయని ఈ సందర్భంగా సీఎం విజయ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నష్టం వాటిల్లొచ్చని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను అలాగే కొనసాగించాలి. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం కేటాయించిన స్థానాలను శాశ్వతం చేయాలి. రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రం ముందు మూడు డిమాండ్లు ఉంచారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లను 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే కల్పించడానికి పార్లమెంటు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తోంది. 543 లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించి 816కి పెంచే ప్రతిపాదనపైనా అడుగు ముందుకు వేయాలని చూస్తోంది. ఈ సమయంలో తమిళనాడు ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గమనార్హం. ఇటీవల పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో రాజకీయ సమీకరణాల మార్పులతో ఎన్డీయే బలం మరింత పెరిగిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. దీంతో, కేంద్రం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చేందుకు మరోసారి ప్రయత్నిస్తుందన్న వార్తలు వచ్చాయి. అయితే, డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

# రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్12:ప్రజాసీమ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్‌ను 'ను నిర్మిస్తే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ-రన్.. ఫ్యామిలీ-డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంఎ÷-లాయీస్ స్కామ్ అంటూ ఆరోపించారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్ల విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు. 'సున్నా పెట్టుబడితో టెస్సరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ.200 కోట్ల లాభం ఆర్జించినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భుతమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవలం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి? తెలంగాణ యువత మొత్తానికి ఈ 'అనుముల హబ్' అవకాశాన్ని కల్పించండి' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# చర్చకు తానెప్పుడూ సిద్ధమే

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్ట్12ప్రజాసీమ

పార్లమెంట్‌లో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తానన్నారు. పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ప్రతిష్టంభనకు తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అయితే సభలో చర్చ జరగాలా? ఆందోళన కొనసాగాలా? అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలనుంచి గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు.. 24 గంటల పాటు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడానికి అందుబాటులో ఉంటానని చెప్పారు. చర్చ జరపాలని ప్రతిపక్షాలు అధికారికంగా లేఖ రాస్తే.. చర్చ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బుధవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో అమిత్ షా మీడియాతో మాట్లాడుతూ.. 'సమావేశాలు మొదలైన నాటినుంచి పార్లమెంట్‌కు వస్తున్నాను. నా ఛాంబర్‌లో కూర్చుంటున్నాను. పార్లమెంట్ కార్యక్రమాలు సజావుగా జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటుంటే.. ఎవరైనా ఏం చేస్తారు?. వాళ్లు చర్చ జరగడానికి అంగీకరించరు. దీన్ని బట్టి ఎవరు పారిపోతున్నారో ప్రజలే అర్థం చేసుకుంటారని అన్నారు. చర్చకు సిద్ధంగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాయాలని సూచించారు. అలా చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంభించవచ్చని.. రాత్రి వరకు చర్చ కొనసాగించేందుకు తాను సిద్ధమన్నారు. అవసరమైతే గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగిద్దామని తెలిపారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇస్తానని షా చెప్పారు. పార్లమెంటులో 'కనిపించడం లేదు', 'పారిపోయారు' వంటి పదాలు ఉపయోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జి ఘటనపై చర్చకు రావాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సవాల్ చేశారు.అమిత్‌షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'విద్యార్థులపై లాఠీచార్జ్ ఎవరు చేశారు. కాల్పులకు ఆదేశించింది ఎవరు?. 20 రోజులుగా అమిత్‌షా ఎందుకు మాట్లాడలేదు. పార్లమెంట్ ముగిసే సమయానికి అమిత్‌షా డ్రామాలు ఆడుతున్నారు' అంటూ రాహుల్ మండిపడ్డారు.

# చంద్రబాబు విజినరీ లీడర్

మొదటిపేజీ తరువాయి

ప్రజాసీమ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసల జల్లు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని.. అభివృద్ధికి అసలైన చిరునామా అంటూ కొనియాడారు. ఏ పని చేపట్టినా అద్భుతంగా చేయడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. నిరంతర శ్రమ, దార్శనికత కలిగిన చంద్రబాబు.. నిజమైన అభివృద్ధికి చిరునామా అని అభివర్ణించారు.బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబం కలిసింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్‌కు 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్‌ను ఎంపీ అందజేశారు. పుస్తకంలోని ఫొటోలను ముర్ము ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగానే ఏపీ సీఎంపై ప్రశంసల జల్లు కురిపించారు. అంతేకాకుండా, 'అప్పలనాయుడిని చూస్తుంటే నన్ను నేను చూసుకున్నట్లే ఉంది' అని రాష్ట్రపతి అన్నారు. పార్లమెంట్‌కు సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరుపై ఎంపీని ద్రౌపది ముర్ము అభినందించారు.

# స్త్రీ అంటే అబల కాదు ఆదిశక్తి అని నిరూపించిన ధీరోధాత్రి రాజమాత రాణి అహల్యాబాయి

-సేవకు, దానధర్మాలకు మారుపేరు మహారాణి అహల్యా బాయి

-మహమ్మదీయుల దాడులలో శిథిలమైన అనేక ఆలయాలను పునర్నిర్మించిన మహనీయురాలు -నేడు ఆమె వర్ధంతి

స్త్రీ అంటే అబల కాదు ఆదిశక్తి అని నిరూపించిన ధీరోధాత్రి.. సేవకు, దానధర్మాలకు మారుపేరు రాజమాత రాణి అహల్యాబాయి.. మరాఠాలు పరిపాలించిన మాల్వా సామ్రాజ్యపు హోల్కరు వంశ రాణి. రాజమాత అహల్యాబాయి మహారాష్ట్రలోని అహ్మద్ నగర్ ప్రాంతానికి చెందిన చౌండి గ్రామంలో జన్మించారు. ఆమె తన పరిపాలన కాలంలో హిందూ మత కార్యకలాపాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి ప్రాచుర్యంలోకి వచ్చారు. అహల్యాబాయి భర్త ఖండేరావు హోల్కర్ 1754లో కుంభేర్ యుద్ధంలో మరణించారు. పన్నెండు సంవత్సరాల తర్వాత, ఆమె మామ మల్హార్ రావు హోల్కర్ మరణించారు. ఒక సంవత్సరం గడిచాకా ఆమె మాల్వా రాజ్యపు రాణిగా సింహాసనాన్ని అధిష్టించారు. ఆమె రాజ్యాన్ని థగ్గులనే ప్రఖ్యాత దోపిడీదారుల నుంచి, ఇతర దుండగుల నుంచి రక్షించే ప్రయత్నాలు చేశారు. ఆమె యుద్ధాలలోకి వ్యక్తిగతంగా సైన్యాన్ని నాయకత్వం వహించి ముందుకు నడిపారు. తుకోజీరావ్ హోల్కర్‌ను సేనానాయకునిగా నియమించారు.రాణీ అహల్యాబాయి ఇండోర్, మహేశ్వర్ ప్రాంతాల్లో అనేక హిందూ ఆలయాలను నిర్మించి ప్రసిద్ధికెక్కింది. ఆమె రాజ్యాలకు ఆవల ఉన్న అనేక పవిత్ర స్థలాల్లో ధర్మశాలలు నిర్మించారు. వాటిలో తూర్పున ద్వారక (గుజరాత్) నుంచి మొదలుకొని వారణాసి, ఉజ్జయిని, నాసిక్, గయ, వైద్యనాథ్ ఆలయం (మహారాష్ట్ర) వంటి ప్రాంతాల్లో ధర్మశాలలు నిర్మాణం చేశారు. సోమనాథ్‌లో పాడుబడి, అపవిత్రమైవున్న సుప్రఖ్యాత సోమనాథేశ్వరాలయాన్ని ఆమె పునర్నిర్మించారు.అహల్యా బాయి హోల్కర్,మే 31, 1725వ సంవత్సరం ఔరంగాబాద్ జిల్లా చౌండి గ్రామపెద్ద మంకోజీ షిండే దంపతులకు జన్మించింది. 1735వ సంవత్సరంలో తన పదవ ఏట మరాఠా సర్దార్లలో ప్రముఖుడైన మల్హార్ రావ్ హోల్కర్ ఏకైక కుమారుడు ఖండే రావు హోల్కర్ తో అహల్యా బాయి వివాహం జరిగింది.ఈ సమయంలో ఇండోర్ పాలకుడిగా మరాఠా సర్దార్లలో ప్రముఖుడిగా మల్హార్ రావ్ వెలుగొందుతున్నాడు. 1754వ సంవత్సరం కుంభేర్ కోట ముట్టడి సమయంలో ఖండే రావు మృతిచెందాడు. సతీ సహగమనానికి ఉపక్రమించిన అహల్యా బాయిని మల్హార్ రావ్ అడ్డుకున్నాడు.ఆయన అహల్యా బాయికి యుద్ధవిద్యలలో, రాజనీతి, పరిపాలన తదితర అంశాలపై తర్ఫీదునిచ్చాడు. 1766వ సంవత్సరంలో మల్హార్ రావ్, 1767వ సంవత్సరంలో అహల్యా బాయి ఏకైక కుమారుడు మాళోజీ రావు మృతి చెందడంతో ఇండోర్ పాలనా బాధ్యతలు అహల్యా బాయి స్వీకరించారు.ఒక స్త్రీ పాలనా బాధ్యతలు చేపట్టడంపట్ల రఘోబా వంటి మరాఠా సర్దార్లు అభ్యంతరమం చెప్పినప్పటికీ, నాటి పీష్వా మాధవ రావు అండతో ఆమె ఇండోర్ పాలనా బాధ్యతలు చేపట్టారు. 1767వ సంవత్సరం నుండి 1795వ సంవత్సరం వరకు ఆమె ఇండోర్ రాజ్యాన్ని పరిపాలించారు. ఆమె



పర్దా పద్ధతిని పాటించలేదు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేవారు. తుకోజీ హెల్కర్ ను సుబేదార్ గా నియమించారు. సామంత నాయకులు అమెకెంతో గౌరవమిచ్చేవారు. ఇండోర్ని విస్తరింపచేశారు. రాజధానిని నర్మదా నది ఒడ్డున కొత్తగా నిర్మించిన మహేశ్వర్ కి మార్చారు. మధ్యభారత మాళ్వా ప్రాంతాన్ని మహేశ్వర్ రాజధానిగా శాంతి సౌభాగ్యాలతో పరిపాలించారు. యుద్ధవిద్యలలో స్త్రీలను ప్రోత్సహించి ఒక మహిళా సేనను ఏర్పరిచారు. వితంతువులకు భర్త ఆస్తి సంక్రమించేలా చేశారు. కాలువలు, చెరువులు త్రవ్వించి వ్యవసాయ అభివృద్ధికి పాటుపడ్డారు.పరిపాలనా సమయంలో అహల్యా బాయి సేవకు, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారు. ఆమె శివుని భక్తురాలు. మధ్యభారత మాళ్వా ప్రాంతాంలోనే కాక భారతదేశమంతటా శివాలయాలు నిర్మించారు. మహమ్మదీయుల దాడులలో శిథిలమైన అనేక ఆలయాలను పునర్నిమించారు. కాశీ, ద్వారక, మథుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, ఘృష్ణేశ్వర్ ఇలా అనేక పుణ్యక్షేత్రాలలోని అలయాలను పునరుద్ధరించింది.ఆ విధంగా హిందూ ధర్మ పునరుత్తేజానికి కృషి చేసింది. మహేశ్వర్ నేత కార్మికులను ప్రోత్సహించి మహేశ్వరం చీరలు అను కొత్త నేతను అందుబాటులోనికి తెచ్చింది. ఈనాటికీ మహేశ్వరం చీరలు మహారాష్ట్రలోనే కాక భారతదేశమంతటా ప్రసిద్ధి.అహల్యాబాయి 1795 ఆగస్టు 13న 70 సంవత్సరాల వయసులో మరణించింది.భారతదేశ సంస్కృతికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమె పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారు. ఇండోర్లోని విమానాశ్రయానికి దేవి అహల్యా బాయి హోల్కర్ విమానాశ్రయంగా నామకరణం చేశారు.

# నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్‌కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్త లను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

# మహారాష్ట్ర సిఎస్‌తో సంజయ్ జాజు భేటీ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ-మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఉన్న సత్సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, పరస్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎండి సి.ఎస్. శెట్టిను ముంబైలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, 'రైజింగ్ తెలంగాణ 2047' లక్ష్యాలు తదితర అంశాలను ఆయన ఎస్‌బీఐ సీఎండీకి వివరించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సంజయ్ జాజు వివరించారు.

# కన్నాలలో హర్ ఘర్ జల్ కార్యక్రమం - తాగునీటి సరఫరాపై క్షేత్రస్థాయి పరిశీలన

:ప్రజాసీమ

మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కీర్తన హర్ ఘర్ జల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తాగునీటి సరఫరా వ్యవస్థ, పైప్‌లైన్ నిర్వహణ, నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించడంతో పాటు వివిధ వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించారు.గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఏఈ కీర్తన సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ముసుకుల కృష్ణవేణి, చంద్రు పద్మ, కావాటి రజిత, గ్రామ కార్యదర్శి కేశెట్టి మధుకర్, సైట్ ఇంజనీర్ లక్ష్మణ్ ,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తిరుమలకు వచ్చే విదేశీ భక్తులకు ప్రభుత్వం శుభవార్త

మొదటిపేజీ తరువాయి

తిరుమలలో కొలువుదీరిన కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే విదేశీ భక్తులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తిరుపతి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయంలో ఈ - వీసా సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. గతంలో తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం విదేశీ భక్తులు రావాలంటే.. ముందుగా చెన్నై, బెంగళూరు లేదా హైదరాబాద్ చేరుకోవాల్సి వచ్చేది. అక్కడ ఈ -వీసా ప్రక్రియ పూర్తి చేసుకుని ఆ తర్వాత శ్రీవారి దర్శనం కోసం తిరుపతికి చేరుకునే వారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో తిరుపతి విమానాశ్రయంలో ఈ వీసా సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఇకపై ప్రయాణికులు విదేశాల నుంచి నేరుగా తిరుపతి విమానాశ్రయం చేరుకొని ఈ - వీసా ప్రక్రియ ముగించుకునే అవకాశం ఉంటుంది. ప్రయాణానికి కనీసం పది రోజులు ముందే ఆన్‌లైన్‌లో ఈ - వీసాను ప్రయాణికులు అందుకోవాల్సి ఉంటుంది. యితే తిరుపతి విమానాశ్రయంలో అంతర్జాతీయ సర్వీసులు లేనప్పటికీ ముందస్తుగానే ఈ - వీసా కౌంటరును కేంద్ర పౌర విమానయాన శాఖ మంజూరు చేసింది. త్వరలోనే ఈ విమానాశ్రయం నుంచి ఇంటర్నేషనల్ సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం.

# సంపాదకీయం

## డీ లిమిటేషన్‌తో ప్రజలకు ఒరిగేదేమీ లేదు !

కాలనుగుణంగా నడుచుకోవడం..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవిడం పాలకుల కర్తవ్యం. శ్రీరాముడంతటి వాడు ప్రజల మనసెరిగి పాలన చేశారు. పూర్వం రాజులంతా అలాగే నడుచుకునే వారు. అలాకాకుండా పీడించిన వారు చరిత్రలో కనుమరుగయ్యారు. నిరంకుశంగా పాలించిన వారు సైతం చరిత్ర లేకుండా పోయారు. భారతదేశంలో అనేకానేక సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. వాటిని పట్టించుకోవడం మానేసిన అధికార, విపక్ష సభ్యులు తమ మానాన తాము సాగుతున్నారు. ఈ మధ్యకాలంలో పార్లమెంట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేవీ పెద్దగా చర్చించడం లేదు. పాలకులు అనుకున్నది మాత్రమే చట్టంగా మారుతోంది. దానిపైనా చర్చలు లేవు. విపక్షాలు కూడా గందరగోళం సృష్టించి బయపటడడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నీరుగారి పోయాయి. ఎవరి పట్టు వారు పట్టడంతో రోజూ సభలను వాయిదా వేయడం మినహా ముందుకు కదలడం లేదు. జంతర్‌మంతర్ ఘటనకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా వచ్చి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేయడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగడమే లేదు. మరో వైపు పార్లమెంటులో విపక్షాల నినాదాలు, పోడియంలోకి దూసుకుని రావడం, స్పీకర్ ఓంబిర్లా వారించడం నిత్యకృత్యంగా మారాయి. దీంతో సమావేశాలను విపక్ష పార్టీలు కావాలనే స్తంభింపచేస్తున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. ఇండియా కూటమి భాగస్వామి జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలో ఉన్న జార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జితో అధికార పార్టీ సభ్యులకు అవకాశం లభించింది. అందుకే జార్ఖండ్‌పై జవాబ్‌దో అంటూ ఎదురుదాడికి దిగారు. అయితే ఇవేవీ ప్రజలకు ఉపయోగపడే వ్యవహారాలు కావు. అటు అధికార పార్టీ, ఇటు విపక్ష పార్టీలు రెండూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయనడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల తీరును పత్రికలు, ఛానళ్లు కవర్ చేస్తూ...తమవంతు బాధ్యతను నిర్వహి స్తున్నాయి. నిజానికి వర్షాకాల సమావేశాల్లో ఏవో అద్భుతాలు జరుగుతాయనుకున్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఐ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అనుసంధాన్ బిల్లు మొదలైన వాటిని ఆమోదం పొందేలా మోడీ వ్యూహం సిద్ధం చేసుకున్నారని అంతా భావించారు. నిజానికి ఈ బిల్లులను ఆమోదింపచేసేందుకు నరేంద్రమోదీ బృందం రంగం సిద్ధం చేసింది. బెంగాల్‌లో విజయం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలను చీల్చి ఒక అనామక పార్టీలో చేరేలా చేశారు. ఉద్దవ్ ఠాక్రేకు చెందిన శివసేన ఎంపీలను తమ వైపుకు లాగారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులను బీజేపీ వైపునకు తిప్పుకున్నారు. తమిళనాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ మద్దతునిచ్చిన తర్వాత ఇండియా కూటమినుంచి వైదొలగిన డీఎంకేతో బేరసారాలు ఆడారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీతో కూడా మంతనాలు జరిపారు. ఏ పార్టీనైనా ఎప్పుడైనా చీల్చగల, ఎవరినైనా దెబ్బతీయగల నరేంద్రమోదీ ఏదైనా సాధించగలరని ఎన్‌డిఎ మద్దతుదారులంతా భావించారు. కానీ ఇలా తలకిందులు అవుతుదని వారు కూడా భావించి ఉండరు. బహుశా మోడీ కూడా ఇలా జరుగుతుందని ఊహించి ఉండరు. అంతా తాను అనుకున్నట్లుగా సజావుగా సాగిపోతుందని అనుకుని ఉంటారు. నిజానికి పార్లమెంట్ ప్రారంభం రోజే మోడీ సభకు హాజరై ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కాక్రోచ్ పార్టీ ఉద్యమంతో అంతా తలకిందులయ్యింది. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల ఆందోళన, మోదీని అవహేళన చేయడం, ఆయన ప్రతి చర్యనూ ప్రశ్నించడం వంటివన్నీ మోదీ నాయకత్వాన్ని నిలదీస్తూ వచ్చాయి. ఆందోళన ఫలితంగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడం కూడా ఓ రకంగా ఎదురుదెబ్బగానే భావించాలి. ఢిల్లీలో విద్యార్థుల నిరసన దేశ వ్యాప్తంగా అనేక నగరాల్లో ప్రకంపనలు సృష్టించడంతో బీజేపీ, సంఘ్‌ను పునరాలోచనలో పడేలా చేశాయనడంలో సందేహం లేదు. ఇప్పుడు దాని ప్రభావంతోనే జార్ఖండ్‌లోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే దీనివెనక ఎవరి హస్తం ఉందన్న ఆరా తీస్తూనే ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పాలకులు ప్రజల మనసెరిగి ప్రవర్తించాలి. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా సాగాలి. ఇప్పటికైనా విద్యార్థుల ఆందోళనలను సానుకూల దృక్పంథంతో పరిశీలిస్తే, సమస్యను పరిష్కరిస్తే మంచిది. ఇదొక్కటే కాదు.. అనేక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. నిరుద్యోగం, వైద్యరంగం, అధిక ధరలు, వంటివాటిని యుద్ధప్రాతిపదిక పరిష్కరించాలి. డీ లిమిటేషన్ ప్రజలకు అవసరం లేని వ్యవహారం. ఇది కేవలం రాజకీయ పార్టీలకు సంబంధించినదే కనుక దీనిని పక్కన పెట్టడం మంచిది. మహిళా బిల్లును ప్రస్తు పార్లమెంట్ సభ్యుల సంఖ్యకే పరిమితం చేయడం మంచిది. ఎంపిలు పెరిగితే ఆర్థిక భారం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఈ దిశగా కృషి చేయకుంటే మోడీ సర్కార్‌కు కష్టాలు తప్పవు. దేశలో పెరుగుతన్న నిరుద్యోగ సమస్యలతో పాటు, అధిక ధరలు, దోపిడీలు, సైబర్ మోసాలు వంటివన్నీ పరిస్కరించదగ్గ సమస్యలే. కనుక వీటిపై మోడీ సర్కార్ దృష్టి సారిస్తే ప్రజలు ఆదరిస్తారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### - దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### - డైరెక్టర్ ఆచార్య జీ.విజయ్ ప్రకాష్

**వేంపల్లె ప్రజాసీమ:**

ఇడుపులపాయ ఆర్జీయూకేటీ ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. బుధవారం అకాడమిక్ బ్లాక్-1 నుంచి ప్రారంభమైన ర్యాలీలో విద్యార్థులు త్రివర్ణ పతాకాలను చేతబట్టి వందేమాతరం, హర్ ఘర్ తిరంగా నినాదాలతో క్యాంపస్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వందేమాతరం గీతానికి విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించి, వందేమాతరం గీతాలాపన చేశారు. డైరెక్టర్ ఆచార్య జీ.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశసేవలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె దీప్తి, అధికారులు రమేష్ కైలాస్, రత్నకుమారి, అనిత, కోటేశ్వరి, రవికుమార్, తిరుపతిరెడ్డి, మొహిద్దిన్ ఖాన్, మాస్టర్ నాగేష్ నాయక్, గాయని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వం అంటేనే అభివృద్ధి -సంక్షేమం

రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు శనివారపు మోహన్ రెడ్డి

**ఆత్మకూరు (ప్రజా సీమ)**

బుధవారం ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం ప్రచారం కార్యక్రమంలో భాగంగా మరిపాడు మండలంలో మండల పార్టీ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, జనార్దన్ నాయుడు,బూత్ కమిటీ ఇన్చార్జిలు మరియు పలువురు స్థానిక కార్యకర్తలతో కలిసి రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూరు నియోజకవర్గం అబ్జర్వర్ శనివారపు మోహన్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. మర్రిపాడు మండలంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయాల కరపత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేసిన వివిధ సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది అలాగే రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి కూడా ప్రజలకు తెలియజేయడం జరిగిందని ఆయన స్పష్టంచేశారు.



## కంచర్ల మధుసూదన్ మృతి తనని తీవ్రంగా కలచివేసింది

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ దిగ్భ్రాంతి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు కుమారుడు కంచర్ల మధుసూదన్ నాయుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ బుధవారం వారి నివాసానికి మధు పార్థివదేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.యువకుడైన మధుసూదన్ నాయుడు మృతి బాధాకరమని,సేవ కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరైన కంచర్ల శ్రీనివాసులు నాయుడు,వారి కుటుంబ సభ్యులు ఈ విపత్కర పరిస్థితులలో ధైర్యంగా ఉండాలని తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.రెడ్డి సాహెబ్ తోపాటు కాంగ్రెస్ శ్రేణులు నివాళులర్పించారు.



## కుక్కకాట్లపై విధ్యార్థులకు అవగాహన

### - కుక్క కరిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, జువాలజీ శాఖల ఆధ్వర్యంలో కుక్క కాట్లపై విధ్యార్థులకు అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ డా.కె. ఉషశ్రీ వెల్లడించారు. ముఖ్య అతిథిగా వెటర్నరీ వైద్యుడు డా.సాదిక్ బాషా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ కుక్క కాటు వల్ల రేబిస్ అనే ప్రాణాంతక వ్యాధి సోకే ప్రమాదం ఉందని, సరైన సమయంలో టీకాలు తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించ వచ్చన్నారు కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో కనీసం 15 నిమిషాల పాటు శుభ్రంగా కడిగి, యాంటిసెప్టిక్ లోషన్ రాసి, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు యాంటీరేబిస్ టీకాలు తీసుకోవాలన్నారు. కుక్కలను వేధించ కూడదని, తెలియని, వీధి కుక్కలకు దూరంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దూకుడుగా ఉండే వీధి కుక్కల గురించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు జనార్దన్, కుమార్ రాజా, రాజారెడ్డి, పీడీ తేజేంద్ర, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## అగ్నిప్రమాద బాధితురాలికి ఎస్ఐ తిరుపాల్ నాయక్ అండ

### - నిత్యావసర సరుకులు పంపిణీ

**వేంపల్లె ప్రజాసీమ:**

ఇటీవల విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లోని సామాగ్రి పూర్తిగా దగ్ధమై, తీవ్ర-నష్టానికి గురైన వెంకట సుబ్బమ్మను ఎస్ఐ తిరుపాల్ నాయక్ బుధవారం పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని బాధితురాలిని ఓదార్చి, కుటుంబానికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎస్ఐ మానవతా దృక్పథంతో స్పందించి, కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయంగా బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులను అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎస్ఐ సేవా దృక్పథాన్ని పలువురు అభినందించారు.



## మహిళల భద్రతపై విద్యార్థినులకు అవగాహన

### - వేధింపులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్ఐ తిరుపాల్ నాయక్

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాలలో మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఎస్ఐ తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులకు మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈవ్‌టీజింగ్, మహిళలపై వేధింపులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో వ్యక్తిగత సమాచారం, ఫొటోలను అపరిచితులతో పంచుకోకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం తీసుకోవాలని, మహిళల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థినులు తమ చుట్టూ జరిగే అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# నేతన్న సేవలో పథకాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

- రెండో విడత జాబితాలో అర్హులందరికీ న్యాయం చేయాలి
- ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్నల సేవలో పథకం ఉద్దేశ్యం మంచిదైనా,అర్హులైన వారికి అందకపోగా,అవినీతి రాజ్యామేలుతోందని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆరోపించారు.అన్నమయ్య జిల్లాలో అర్హులైన వారికి పథకం అందలేదని,అన్ని అర్హతలు వున్నవారికి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లె కలెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మకు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ నాయకుల కనుసన్నలలోనే ఎంపిక జరిగిందని,అసలైన లబ్ధిదారులకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.పథకం ప్రకటించడం కాదు,ఆ పథకం ఫలితం నిజమైన నేతన్న ఇంటికి చేరాలన్నారు.అన్నమయ్య జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా నిజమైన లబ్ధిదారులకు పథకం చేరలేదన్నారు.20 నుంచి 30 శాతం మాత్రమే నిజమైన లబ్ధిదారులు ఉంటారు.మిగిలిన వారు తప్పుడు అడ్రస్,సమాచారం ఇచ్చిన లబ్ధిదారులయ్యారని ఆరోపించారు.దీంతో నిజమైన వారికి పథకం అందలేదని,దీనిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ాఅర్హత కలిగిన ఒక్క నేతన్నకు అన్యాయం జరిగినా బాధితుల తరపున పోరాటం చేస్తామని,అవసరమైతే జిల్లావ్యాప్తంగా నేతన్నలకు మద్దతుగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు,మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు ఈశ్వరయ్య,మదనపల్లె టౌన్ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ పీర్,రూరల్ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అలీ,సోమశేఖర్,నాగరాజు,రవీంద్ర,జీవన్ కుమార్,జగదీష్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





# వివాహిత అనుమానాస్పద మృతి

## తిరునంపల్లిలో విషాదం

**రాజంపేట (ప్రజా సీమ): పెనగలూరు**



మండల పరిధిలోని తిరునంపల్లి గ్రామంలో అనిత (22) అనే వివాహిత బుధవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. స్థానికులు, బంధువుల వివరాల ప్రకారం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ?తిరునంపల్లి గ్రామానికి చెందిన అనితకు నాలుగేళ్ల క్రితం చలంపాటి మణితో వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. ఉపాధి నిమిత్తం భర్త మణి ఒకటిన్నర సంవత్సరం క్రితం కువైట్ వెళ్లాడు. ఈ క్రమంలో తెల్లవారుజామున సుమారు 2:00 గంటల సమయంలో అనిత అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయింది. ?మృతికి గల స్పష్టమైన కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ డైరెక్టర్ అక్కిలి నాగేంద్ర బాబును కలిసిన మల్లి మారోతు,

**ఏపీ బ్యూరో ( ప్రజా సీమ)**

ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ మాజీ ప్రధాన కార్యదర్శి , అనంత సముద్రం పి ఏ సి ఎస్ చైర్మెన్ మండలం మల్లి మారోతు,ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ ఆపరేషన్స్ అండ్ సర్వీసెస్ డైరెక్టర్ అక్కిలి నాగేంద్ర బాబు ని తాడేపల్లిలోని ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రవాసాంధ్రుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ప్రవాసాంధ్ర భరోసా బీమా, రిపాట్రియేషన్ సేవలు, ఎన్ఆర్ఐ పోలీస్ సెల్, ఆలయ దర్శన సేవలు, అత్యవసర సహాయ కార్యక్రమాలు వంటి అంశాలపై వివరాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా మల్లి మారోతు ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ చేపడుతున్న సేవలను అభినందిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులకు సంస్థ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని పేర్కొన్నారు.అదే విధంగా అక్కిలి నాగేంద్ర బాబు మాట్లాడుతూ, ప్రపంచంలోని ఏ దేశంలో ఉన్న ప్రవాసాంధ్రుడైనా ఇబ్బందులు ఎదుర్కొంటే ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ అండగా నిలుస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు



# శ్రీ మానసా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు









## శ్రీ మానసా దేవి ఆలయానికి పోటెత్తిన భక్తులు

## భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు

## ఆలయ నిర్వాహకులులక్ష్మయ్య స్వామి

**సిద్ధవటం( ప్రజా సీమ)**

కడప చెన్నై జాతీయ రహదారిలోని శ్రీ మానసా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మూల విరాట్ ఉత్సవ విగ్రహాన్ని ఆలయం చుట్టూ భాజా భజంత్రీల మధ్య ఊరేగింపు చేశారు సిద్ధవటం మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కనుమలో పల్లె గ్రామం సమీపాన వెలసిన శ్రీ మానసా దేవి ఆలయంలో బుధవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి శర్మ మాట్లాడుతూ అమావాస్య సందర్భంగా మానసా దేవి అమ్మవారికి, కుంకుమార్చన,, పంచామృత అభిషేకాలు నిర్వహించి అమ్మవారి మూల విరాట్ ఉత్సవ విగ్రహాన్ని ఆలయం చుట్టూ భాజా భజంత్రీల మధ్య ఊరేగింపు చేశామని తెలిపారు ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రత్యేక కోలాటాలతో అమ్మవారికి సారే సమర్పించి భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకున్నారని అమ్మవారి దర్శనానికి కడప, మాధవరం, ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మహిళా భక్తులకు, పసుపు కుంకుమ, గాజులు, సమర్పించి అన్నప్రసాదాలు సమకూర్చామని తెలిపారు, అమ్మవారి గుడి సమీపంలో కోలాటం వేసే మహిళలు , కడప, మాధవరం, ఇతర ప్రాంతాల నుండి కోలాటం వేసేందుకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఊరేగింపు ముందు కోలాటం వేసుకుంటూ అమ్మవారిని ఊరేగింపు చేశారు ఈ కార్యక్రమంలో రవిశంకర్ మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాజంపేటలో శ్రీ మారుతి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్







## విశేష స్పందన!

**రాజంపేట (ప్రజా సీమ):**

కడప జిల్లా రాజంపేట పట్టణంలో తిరుపతి శ్రీ మారుతి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. బుధవారం నిర్వహించిన ఈ శిబిరంలో రాజంపేట పరిసర ప్రాంతాల నుండి దాదాపు 1000 మందికి పైగా రోగులు హాజరై వైద్య సేవలు పొందారు. ?ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో తిరుపతి మారుతి హాస్పిటల్‌కు చెందిన 50 మందికి పైగా వివిధ విభాగాల నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మారుతి కృష్ణ మాట్లాడుతూ “పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోనే ఈ మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించాము అని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన స్పందన సంతోషాన్నిచ్చింది అని అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవలను మరింత విస్తృతం చేస్తాం” అని తెలిపారు.? ఉచితంగా నిపుణులైన వైద్యులతో పరీక్షలు చేయించి, మందులు పంపిణీ చేసినందుకు గాను తిరుపతి మారుతి హాస్పిటల్ యాజమాన్యానికి, పాల్గొన్న వైద్య బృందానికి రాజంపేట పట్టణ ప్రజలు, స్థానిక నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైఎస్సార్సీపీ సోషల్ మీడియా చురుకుగా వ్యవహరించాలి





## - కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఎస్.నిసార్ అహమద్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ మరియు పరిశీకులకురాలు ఎన్.అనీషా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సోషల్ మీడియా కార్యకర్తల సూచనా సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సోషల్ మీడియా ప్రజలతో అనుసంధానానికి అత్యంత కీలకమైన వేదికగా మారిందన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలు,వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలని,ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై వాస్తవాలను ప్రజలకు అంశాన్ని ఆధారాలతో,బాధ్యతాయుతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ఎన్.అనీషా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు,నాయకుల పర్యటనలు,ప్రజా సమస్యలు,కార్యకర్తల కార్యక్రమాలను వేగంగా కవర్ చేసి ఫేస్ బుక్,ఇంస్టాగ్రామ్,ఎక్స్,యూట్యూబ్,వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి కార్యకర్త సోషల్ మీడియాను కేవలం పోస్టులు పెట్టే వేదికగా కాకుండా ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకురావడానికి,పార్టీ వాణిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఒక బలమైన సాధనంగా ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు.మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 47 శాతం మంది సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారని అందులో 30 శాతం మంది యువకులే ఉన్నారని కార్యకర్తలు కంటెంట్ తయారీ,వీడియోలు మరియు రీల్స్ రూపొందించడం, పోస్టర్ డిజైనింగ్, సమాచార ధృవీకరణ, పార్టీ కార్యక్రమాల డిజిటల్ ప్రచారం తదితర అంశాలపై నైపుణ్యాలు పెంపొందించుకోవాలని కార్యకర్తలకు సూచనలు, దిశానిర్దేశం చేశారు.యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె ఇర్ఫాన్,నాగరాజ రెడ్డిలు మాట్లాడుతూ పార్టీ ఇటీవల రూపొందించిన జగనన్న 2.0 యాప్ లో అందరూ భాగస్వాములు కావాలని పార్టీ నుండి వచ్చే సూచనలను పాటించాలని కోరారు.ఇటీవల డీఎస్సి అక్రమాలపై జరిగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన సి.పి రాఘవ రెడ్డి,ఎస్.కె ఇర్ఫాన్,హేమంత్ కుమార్,పవన్ రాయల్,ఖాదర్ తదితరులకు సమావేశంలో పార్టీ నాయకులు,సోషల్ మీడియా విభాగం ప్రతినిధులు కలసి సన్మానించారు.అలాగే యువజన విభాగం కార్యదర్శి చెన్నకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి.పి రాఘవ రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె ఇర్ఫాన్,నాగరాజరెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి హేమంత్,జిల్లా కార్యదర్శి పవన్ రాయల్,ఈశ్వర్ నాయక్,ఎన్.నవాజ్ అలీ ఖాన్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్,చెన్న కృష్ణ,నాగమణి,మాధవ రెడ్డి,సోషల్ మీడియా నాయకులు జాఫర్,ఆవుల సోమశేఖర్ రెడ్డి,వడిగాల శ్రీకాంత్ రెడ్డి,రవితేజ,యాసిన్,సాంబ శివా రెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసీమ

## విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన డీఈఓ కె.వి.ఎన్. కుమార్

### మధ్యాహ్న భోజన నాణ్యత, పరిశుభ్రతపై పరిశీలన

పుల్లంపేట,(ప్రజా సీమ)

పుల్లంపేట ఏపీ మోడల్ స్కూల్‌ను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి వారితో ఆత్మీయంగా పలకరించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతను స్వయంగా పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు చక్రధర్ రాజు, నాగ తిరుమలరావు, ప్రిన్సిపల్ లీలా శ్రీహరి సిబ్బంది ఆనంద్, మోహన్‌రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## అమరావతి ఛాంపియన్షిప్ పోటీలకు ఆదిత్య విద్యార్థి ఎంపిక

### - అభినందించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి

మదనపల్లె (ప్రజా సీమ) :

పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ఈసీఈ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి దిత్విక్ వెంకటేష్ వాయల్పాడులో జరిగిన అమరావతి ఛాంపియన్షిప్ అండర్-23 బాస్కెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి పురుషుల జట్టుకు ఎంపికయ్యాడు.వాయల్పాడులో 12 రోజులుపాటు జరిగే అమరావతి ఛాంపియన్షి అండర్-23 బాస్కెట్ బాల్ మెన్స్ టీమ్ ట్రైనింగులో ఈ విద్యార్థి పాల్గొంటాడు.ఫైనల్ గా గుంటూరులో జరిగే గేమ్ లో విద్యార్థి పాల్గొనడం జరుగుతుందని వివరించారు.ఈ నేపథ్యంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థిని అభినందిస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ క్రీడల పట్ల మరింత నైపుణ్యం సాధించాలని రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆర్.సురేంద్రబాబు మరియు ఎస్.జబీవుల్లా బాషా ముఖ్యపాత్ర పోషించారు.



## అంగన్‌వాడీ కార్యకర్తలకు 'జ్ఞానజ్యోతి'పై శిక్షణ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా డీఈఓ కె.వి.ఎన్. కుమార్

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు 'జ్ఞానజ్యోతి' కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా డీఈఓ కె.వి.ఎన్. కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలను ఉద్దేశించి డీఈఓ కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బోధన నైపుణ్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ చిన్నారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణపై కూడా దృష్టి సారించాలని సూచించారు.ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. శిక్షణలో భాగంగా ఉపయోగిస్తున్న .టీచింగ్ లెర్నింగ్ మెటీరియల,ను పరిశీలించిన ఆయన, దాని వినియోగాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓలు చక్రధర్ రాజు, నాగ తిరుమలరావు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లీలా శ్రీహరి, పీఆర్‌లు కె. శంకరయ్య, వేణుగోపాల్, అంగన్‌వాడీ సూపర్వైజర్లు పార్వతి, విజయలక్ష్మి, మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పండుగ వాతావరణంలో శ్రీచౌడేశ్వరి దేవి జయంతి





### - ఉచిత వైద్య,రక్తదాన శిబిరం,పెద్దఎత్తున అన్నదానం

### - అద్భుతమైన ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణం సిల్క్ టౌన్,నీరుగట్టువారిపల్లిలో వెలసిన శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో కన్నుల పండుగగా జరిగాయి.బుధవారం చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమంతోపాటు ఉచిత వైద్య శిబిరం,రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉదయం అమ్మవారికి పంచామృతా భిషేకం,అనంతరం అమ్మవారు భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు.శ్రీతొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఎంవీఆర్ మరియు మా ఆసుపత్రి వైద్యులు నవీన్,శ్రీలత,అవినాష్,సుశీల,దీపిక,మణిక ంఠ,రవిల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి,300పైగా రోగులకు వైద్య సేవలతోపాటు అవసరమైన మందులు ఉచితంగా అంద జేశారు.అదేవిధంగా రక్తదాన శిబిరంలో సుమారు 150 యూనిట్లకుపైగా రక్తం దాతల నుండి సేకరించడం జరిగింది.సాయంత్రం అలంకరించిన ప్రత్యేక పుష్పపల్లకిలో అమ్మవారిని మేళతాళాలతో మాడ వీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ ఊరే గింపులో మైదుకూరు వారి ప్రత్యేక వేషధారణలు,శ్రీ చౌడేశ్వరీ జ్యోతి నాట్య బృందం వారు 4 కలిశాలతో,50 మంది మహిళా భక్తులతో కోలాట కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలచాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్ర శేఖర్,ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్యలు మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమాలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అమ్మవారి కృపకటాక్షాలతో ప్రజలు,భక్తులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అమ్మవారి వేడుకల్లో కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వ హించిన ఉచిత వైద్య,రక్త దాన శిబిరాలు జయప్రదం కావడానికి సహకరించిన తోగటవీర క్షత్రియ వైద్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి జ్ఞాపికలతో సన్మానించారు.భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామని తెలిపారు.అన్న ప్రసాద వితరణ కార్య క్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై అమ్మవారి కృప కటాక్షానికి పాత్రులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం వైద్యులు మాట్లాడుతూ అమ్మవారి జయంతి సందర్భంగా భక్తులు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందని,భవిష్యత్తులోనూ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు భోజనపు వెంకటనారాయణ,శ్రీ చౌడేశ్వరి ఆలయం గౌరవాధ్యక్షులు వెంకట రమణ,మోడం సిద్ధప్ప,ఉప్పు రామచంద్ర,రామిశెట్టి నీలకంఠ, శ్రీరామ్ చినబాబు, బండినాగరాజు నాగరాజు, లక్ష్మీనారా యణ,యువజన విభాగం ఉపాధ్యక్షులు ఉప్పు శ్రీనివాసులు మరియు రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),పురం సహదేవ,భువనేశ్వరి సత్య,శీలం రమేష్, రామిశెట్టి శివయ్య,శ్రీకాంత్,రామిశెట్టి రెడ్డి కేశవ పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మదనపల్లె పట్టణంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు






### - ఘనంగా ప్రారంభమైన ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారధ్యంలో భారీ ర్యాలీ

మదనపల్లె (ప్రజా సీమ) :

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనపల్లె పట్టణంలో ముందస్తు సంబరాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.పట్టణంలోని మిషన్ కాంపౌండ్ నుంచి బెంగళూరు బస్టాండ్ వరకు నిర్వహించిన భారీ దేశభక్తి ర్యాలీ జన సందోహంతో ఉత్సాహ భరితంగా ముందుకు సాగింది.జాతీయ జెండాలు,త్రివర్ణ పతాకాలతో పట్టణ ప్రధాన రహదారులు కిక్కిరిశాయి.ఈ ర్యాలీలో పాఠశాలలు,కళాశాలలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులతో పాటు ఐకేపీ మహిళా సంఘాల సభ్యులు,పట్టణ ప్రజలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, హిజ్రా సంఘాల సభ్యులు,రేషన్ షాప్ డీలర్లు,ఆర్యవైశ్య సంఎ ౦ంం ప్రతినిధులు,కళాకారులు ,స్వర్ణకారులు, వివిధ కుల సంఘాల సభ్యులు, మాజీ సైనికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు,విద్యార్థి సంఘాల ప్రతినిధులు, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు,హమాలీ ,బిల్డింగ్ వర్కర్స్,లారీ,ఆటో,కార్ యూనియన్ల సభ్యులు,వెల్డింగ్ వర్కర్స్,టైలర్స్,యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కుల,మత,వర్గ భేదాలకు అతీతంగా ప్రజలంతా ఒక్కటై దేశభక్తిని చాటుతూ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కిలో మీటర్ పోడవైన భారీ జాతీయ జెండాను చేత పట్టుకుని ర్యాలీగా ముందుకు సాగగా,మరోవైపు జాతీయ జెండాలతో విద్యార్థులు,యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.దేశభక్తి నినాదాలు,జాతీయ గీతాలు,ప్రదర్శనలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ ర్యాలీలో మదనపల్లె శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషాతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రముఖులు,స్వచ్ఛంద సంస్థల సభ్యులు,ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు,కరస్పాండెంట్లు,పాల ౯ని ప్రజలకు ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ ,దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం,జాతీయ సమగ్రతను చాటేలా నిర్వ హించిన ఈ భారీ ర్యాలీ మదనపల్లె పట్టణంలో దేశభక్తి స్ఫూర్తిని మరింతగా పెంచింది.ర్యాలీ ఆద్యంతం జాతీయ జెండాలతో మదనపల్లె వీధులు త్రివర్ణమయంగా మారాయి.

## మిట్స్ యూనివర్శిటీలో ఆలోచింపజేసిన యాంటీ ర్యాగింగ్ డే






### - ముఖ్య అతిథిగా హాజరైన మదనపల్లె రూరల్ సీఐ రవినాయక్

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టూ బీ యూనివర్సిటీలో బుధవారం ఎం.ఎస్.అర్ (మిట్స్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) క్లబ్ వారి ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ డేను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది సరదాగా సీనియర్లు-జూనియర్ల మధ్య పరిచయం పెంచుకునే మార్గం కాదని,అది ఒక విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే,మానసికంగా మరియు శారీరకంగా బాధించే తీవ్రమైన సమస్య అని అన్నారు.ఒకప్పుడు పాఠశాల,కళాశాల అనే బేధం లేకుండా ప్రతి విద్యాలయంలో ఉండేది.దీనికి ఎంతో మంది విద్యార్థులు బలయ్యారని,అందుకే దీన్ని నిరోధించడానికి ప్రత్యేకంగా చట్టాలు సైతం తీసుకొచ్చారన్నారు.దీనిని అరికట్టడానికి యూజీసీ,ఏఐసీటీఈ లాంటి పలు సంస్థలు అనేక రెగ్యులేషన్స్ తీసుకొచ్చాయని,వాటిని పాటించని యెడల శిక్షా అర్హులవుతారన్నారు.సీనియర్ విద్యార్థులు జూనియర్ల పట్ల అభ్యంతరకరంగా, అసభ్యంగా ప్రవర్తించడం,ఇబ్బంది పెట్టడం,మత్తు పదార్థాలకు బానిసలుగా మారడం లాంటి చేపడితే విద్యార్థులు వెంటనే యూనివర్సిటీ అధ్యాపకులకు, యాజమాన్యాలకు భయపడకుండా తెలియజేయాలన్నారు .పోలీసులు ఎప్పుడు బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయడా నికి చూస్తారన్నారు .అత్యుత్సాహానికి పోయి జైలుపాలు కావొద్దని,జీవితాలను అంధకారం చేసుకోవద్దని,సీనియర్ విద్యార్థులకు తెలియజేసారు.ఇటీవల జరుగుతున్న సైబర్ మోసాల్లో ఎక్కువగా చదవుకున్న వారే మోసపోతున్నారని,వీటిపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు.యూనివర్శి టీలో యాంటీ ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేసి,ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాగింగ్ వద్దు - స్నేహం ముద్దు అనే భావనతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని, యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థుల అవగాహన కోసం యాంటీ ర్యాగింగ్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,సాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత,యాంటీ ర్యాగింగ్ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ చంద్ర మోహన్,డాక్టర్ సుబ్బారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# ఉద్యోగాలు అమ్మేశారు.

## జీతాలు కూడా ప్రభుత్వ ఖజానా నుంచే!






### కారుణ్య నియామకాల పేరుతో రూ.3.80 కోట్ల దుర్వినియోగం

### ఇద్దరు కీలక నిందితుల అరెస్ట్

కడప జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాథ్

కడప క్రైమ్, ఆగస్టు 12 (ప్రజా సీమ): ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల ఆశలను ఆసరాగా చేసుకుని ఏకంగా ప్రభుత్వ ఉద్యోగాలనే అమ్మకానికి పెట్టిన వ్యవహారం కడపలో వెలుగులోకి వచ్చింది. కారుణ్య నియామకాల పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు వసూలు చేసి, నకిలీ ప్రభుత్వ నియామక ఉత్తర్వులు సృష్టించి 25 మందిని ప్రభుత్వ ఉద్యోగాల్లో చేర్పించిన ఘటన కలకలం రేపుతోంది. నకిలీ నియామకాలతో ప్రభుత్వ ఖజానాకు ఇప్పటివరకు సుమారు రూ.3.80 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ వివరాలను కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ బుధవారం కడప పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కేసు దర్యాప్తు, నిందితుల అరెస్ట్, నకిలీ నియామక ఉత్తర్వులు, ప్రభుత్వ ఖజానాకు జరిగిన నష్టం తదితర అంశాలను ఎస్పీ మీడియాకు వెల్లడిస్తూ ఈ కేసులో ప్రభుత్వ ఉద్యోగులను అరెస్టు చేసినట్లు తెలిపారు . గతంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించిన సయ్యద్ మస్తాన్ వల్లి (46), చిలుమారు శ్రీనివాసుల రెడ్డి (46) కలిసి కారుణ్య నియామకాల పేరుతో నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడైంది. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఒక్కో అభ్యర్థి వద్ద నుంచి సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు నగదు తీసుకున్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు సుమారు 25 మంది అభ్యర్థుల నుంచి రూ.1.70 కోట్ల నుంచి రూ.2 కోట్ల వరకు నగదు వసూలు చేసినట్లు నిందితులు విచారణలో వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. అధికారుల సంతకాలతో నకిలీ నియామక ఉత్తర్వులుకారుణ్య నియామకాలకు సంబంధించిన ఖాళీలు, పోస్టులు, కార్యాలయాల వివరాలపై తమకు ఉన్న అవగాహనను నిందితులు దుర్వినియోగం చేసినట్లు పోలీసులు గుర్తించారు. గతంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో పనిచేసిన ఏవో, డిప్యూటీ సీఈఓ, సీఈఓ స్థాయి అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి, అసలు ప్రభుత్వ ఉత్తర్వుల మాదిరిగా కనిపించే విధంగా నకిలీ ప్రొసీడింగ్స్, అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ తయారు చేసి అభ్యర్థులకు అందించినట్లు దర్యాప్తులో వెల్లడైందని ఎస్పీ తెలిపారు. నకిలీ ఉత్తర్వులతో నిజమైన ఉద్యోగాల్లో చేరిక నిందితులు ఇచ్చిన నకిలీ నియామక ఉత్తర్వులను అసలు ప్రభుత్వ ఉత్తర్వులుగా చూపిస్తూ 25 మంది అభ్యర్థులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో విధుల్లో చేరినట్లు పోలీసులు గుర్తించారు. వారిలో కొందరు ఆఫీస్ సబార్డినేట్లుగా, మరికొందరు వాచ్‌మెన్లుగా విధుల్లో చేరినట్లు తెలిపారు. నియామక ఉత్తర్వులు నకిలీవని, ఉద్యోగం కోసం డబ్బులు చెల్లించిన విషయాన్ని సంబంధిత అధికారులకు వెల్లడించకుండా ప్రభుత్వ అధికారులను నమ్మించి విధుల్లో కొనసాగినట్లు దర్యాప్తులో తేలిందని ఎస్పీ పేర్కొన్నారు. రూ.3.80 కోట్ల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం నకిలీ నియామక ఉత్తర్వుల ఆధారంగా ఉద్యోగాల్లో చేరిన వారికి అనంతరం ప్రభుత్వ ఖజానా నుంచి నెలవారీగా జీతభత్యాలు చెల్లించినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ విధంగా నకిలీ నియామకాల కారణంగా ఇప్పటివరకు ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.3.80 కోట్ల మేర ఆర్థిక నష్టం, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కారుణ్య నియామకాల కోసం సీనియారిటీ జాబితా తయారు చేసే ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు గుర్తించడంతో జిల్లా పరిషత్ సీఈఓ సి. సుబ్రమణ్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా సయ్యద్ మస్తాన్ వల్లి, చిలుమారు శ్రీనివాసుల రెడ్డిలను పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా 2018 సంవత్సరం నుంచి కారుణ్య నియామకాల పేరుతో నిరుద్యోగులను గుర్తించి, వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి డబ్బులు తీసుకున్నట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో నకిలీ నియామక ఉత్తర్వులతో ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన 25 మంది అభ్యర్థుల పాత్రపైనా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నకిలీ ఉత్తర్వుల తయారీ, అధికారుల సంతకాల ఫోర్జరీ, అభ్యర్థులను ఉద్యోగాల్లో చేర్పించడం తదితర అంశాల్లో మరెవరైనా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది లేదా ఇతర వ్యక్తులు సహకరించారా అనే కోణంలోనూ సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చే ఆధారాల ఆధారంగా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. అరెస్టయిన నిందితులు సయ్యద్ మస్తాన్ వల్లి జూనియర్ అసిస్టెంట్, ఈ ఈ పి ఆర్ ఐ,, బద్వేల్. అక్కాయపల్లె, కడప నివాసి. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉండగా చిలుమారు శ్రీనివాసుల రెడ్డి సీనియర్ అసిస్టెంట్, ఎంపీపీ, కమలాపురం. చిన్నచౌక్, కడప నివాసి. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నట్లు తెలిపారు కారుణ్య ఉద్యోగాల పేరుతో సాగిన ఈ వ్యవహారంలో ఉద్యోగం కోసం డబ్బులు చెల్లించిన అభ్యర్థులు, నకిలీ నియామక ఉత్తర్వులు, ప్రభుత్వ కార్యాలయాల్లో వారి చేరిక, కోట్ల రూపాయల ప్రభుత్వ నిధుల చెల్లింపుల వెనుక ఇంకా ఎవరెవరి పాత్ర ఉందన్నది పోలీసుల తదుపరి దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ సమావేశంలో కడప డీఎస్పీ బాలస్వామి రెడ్డి, కడప వన్‌టౌన్ సీఐ తిమ్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్ ఫలితాల్లో కొత్తపేట విద్యార్థి ప్రతిభ

### ఓపెన్ కేటగిరీలో గంగ చరణ్‌రెడ్డి ఎంపిక.. ఏటా రూ.12 వేల స్కాలర్‌షిప్

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

ఎన్‌ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) రాష్ట్ర స్థాయి పరీక్ష ఫలితాల్లో పుల్లంపేట మండలం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టి.ఎ. గంగ చరణ్‌రెడ్డి ఓపెన్ కేటగిరీలో ఎంపికయ్యాడు.ఎన్‌ఎంఎంఎస్ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థికి ప్రభుత్వం నుంచి ప్రతి సంవత్సరం రూ.12 వేల స్కాలర్‌షిప్ అందుతుంది. ఈ స్కాలర్‌షిప్ ఇంటర్మీడియట్ విద్య పూర్తయ్యే వరకు కొనసాగుతుంది.విద్యార్థి గంగ చరణ్‌రెడ్డి ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అలీ అక్బర్ అభినందనలు తెలిపారు. పాఠశాల నుంచి భవిష్యత్‌లో మరింత మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై ఉత్తమ ప్రతిభ కనబరచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పీడీ సాయిరాం, మల్లికార్జున, లక్ష్మణ్, ఇంద్రవతి తదితరులు విద్యార్థిని అభినందించారు.




## కంచర్ల మధుసూదన్ నాయుడు మృతి దురదృష్టకరం

### - నివాళులర్పించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జునైద్ అక్బరీ

మదనపల్లె (ప్రజా సీమ) :

త్రివిధ రక్షణ దళాల మాజీ సైనికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు కుమారుడు కంచర్ల మధుసూదన్ నాయుడు కర్ణాటకలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో బుధవారం మదనపల్లి ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా ఆయన తనయుడు యువ నాయకులు జునైద్ అక్బరీలు మధుసూదన్ నాయుడు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంచివ్యక్తి కంచర్ల శ్రీనివాసులు నాయుడు అని ఆయన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం దురదృష్టకరమన్నారు.ఈ ఘటన తనను ఎంతో కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు.అనంతరం కంచర్ల శ్రీనివాసులు నాయుడు,కంచర్ల చింటూలను వారు ఓదార్చారు.

## ప్రియుడితో కలిసి భర్తను అంతమొందించిన భార్య





### - నిందితులు అరెస్ట్ చేసిన పోలీసులు

### - వివరాలు వెల్లడించిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లె (ప్రజా సీమ) :

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను అంతమొందించిన భార్య,ప్రియుడిని పీలేరు పోలీసులు అరెస్టు చేశారు.నిందితులను బుధవారం ఎస్పీ కార్యాలయంలో అరెస్ట్ చూపారు.ఈ సందర్భంగా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ పీలేరు పట్టణం,డిష్ కాలనీకి చెందిన మంగినేని ఉమాదేవి (41)కి,తిరుపతి జిల్లా చంద్రగిరి మండలానికి చెందిన చారాల సుబ్రహ్మణ్యం (32) అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది.వీరి వివాహేతర సంబంధానికి భర్త మంగినేని వెంకట సుబ్రహ్మణ్యం అడ్డుగా ఉన్నాడని భావించి,అతన్ని అంతం చేయడానికి ఉమాదేవి,సుబ్రహ్మణ్యం పథకం పన్నారు.ఈనెల 7వ తేదీ ఉమాదేవి,ప్రియుడు సుబ్రహ్మణ్యం తెచ్చిఇచ్చిన నిద్రమాత్రలను ఇడ్లీ,సాంబారు,చట్నీలో కలిపి తన భర్త మంగినేని సుబ్రమణ్యం పెట్టింది.భర్త గాఢ నిద్రలోకి జారుకున్న తర్వాత ఉమాదేవి,ప్రియుడు సుబ్రహ్మణ్యం కలిసి ఇనుప రాడ్ గుండ్రాయితో భర్త తల పగలగొట్టి దారుణంగా హత్య చేశారు.ఈ హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు,మృతదేహాన్ని ద్విచక్రవాహనంపై తీసుకెళ్లి మదనపల్లి - తిరుపతి జాతీయ రహదారిపై పడేశారు.ఆ తర్వాత రక్తపు మరకలు ఉన్న బట్టలు,ఇనుప రాడ్,గుండ్రాయిని ఒక గోనెసంచిలో వేసి కట్టకింద ఉన్న కుంటలో పడేశారు.మృతుని తండ్రి మంగినేని క్రిష్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీలేరు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు.పీలేరు సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో లోతైన విచారణ జరిపారు.దీంతో నేరం చేసినట్లు నిర్ధారణ కావడంతో మంగళవారం సాయంత్రం నిందితులు మంగినేని ఉమాదేవి,చారాల సుబ్రహ్మణ్యంలను పోలీసులు అరెస్టు చేశారు.విచారణలో వారు తమ నేరాన్ని అంగీకరించడంతో కోర్టులో హాజరుపరచనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి,రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్,పీలేరు సీఐ వెంకటేశ్వర్లు,కలకడ సీఐ లక్ష్మన్న,ఎస్ఐ రహీం,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టుపోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

రాజంపేట (ప్రజా సీమ):

బిజెపి ఓబీసీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో వీర చౌడేశ్వరి జయంతి సందర్భంగా బుధవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు రాజంపేట పాత బస్టాండ్ దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని ప్రతి ఒక్కరి ఆకలి తీర్చాలని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా పట్టుపోగుల ఆదినారాయణ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం మొదలుపెట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి అయ్యిందని ,వచ్చే ఏడాది ఐదవ సంవత్సరం కాబట్టి రాబోయే రోజుల్లో అమ్మవారి ఆశీస్సులతో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాలకు మరియు పేద విద్యార్థులకు ఈ ట్రస్ట్ ద్వారా రాజంపేట ప్రజల కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టదలచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వివి. రమణ పట్టణ ఉపాధ్యక్షులు పట్టుపోగుల మహేష్ బాబు పట్టణ ప్రధాన ఎస్ గిరి రాజారెడ్డి. బి సుందర్ బాబు పట్టణ కార్యదర్శి రేపూరి అఖిల్ రామారావు షేక్ గౌస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## అండర్ -15 సాఫ్ట్ బాల్ ఆసియా కప్ కి ఏపీ తరపున బరిలోకి లావులూరి అవికా రాయ్

రైల్వే కోడూరు ( ప్రజా సీమ )

తిరుపతి జిల్లా ఓబులవారి పల్లె మండలం మంగంపేట గ్రామపంచాయతీకి చెందిన లావులూరి చరణ్ కుమార్తె అండర్ 15 ఏసియా కప్ చైనాలో జరగనున్న సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపిక అయింది. మంగంపేటలోని ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న లావులూరి అవికా రాయ్ ని సాఫ్ట్ బాల్ పట్ల ఆసక్తి ఉండడంతో చెన్న రాజు పోడు ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించే వ్యాయామ ఉపాధ్యాయుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించడం జరిగింది. ఈ క్రమంలో పలు మండల స్థాయి, జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరిచింది.కడప జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ రామసుబ్బారెడ్డి సహకారంతో చైనాలో జరగనున్న ఆసియా కప్ సెలక్షన్లకు మధ్యప్రదేశ్ వెళ్లనున్నట్లు అవికారాయ్ తండ్రి లావులూరి చరణ్ ఆనందంతో తెలియజేశారు. ఏపీ తరపున పాల్గొనేందుకు జరిగే సెలక్షన్ల కోసం ఆగస్టు నెల 24, 25 తేదీలలో ఇండోర్ స్టేడియంకు వెళ్ళనున్నట్లు తెలియడంతో పాఠశాల యాజమాన్యం, ఏపీఎండిసి సిపిఓ గోపీనాథ్, గ్రామస్తులు, బంధుమిత్రులు అవికారాయ్ కి ఉపాధ్యాయ బృందం, శ్రేయోభిలాషుల బంధువుల నుండి నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి



ప్రజాసీమ

# ఏపీ సర్వతోముకాభివృద్ధికి సీఎం చంద్రబాబు బాటలు

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ ప్రశంసలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని 20వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 17వ రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రజలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా పచ్చిపాల తులసి రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు.ఒకవైపు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,మరోవైపు హంద్రీ-నీవా జలాలతో రాయలసీమలోని చెరువులను పూర్తిస్థాయిలో నింపి రైతులకు,వ్యవసాయానికి అండగా నిలిచారన్నారు.మంత్రి నారా లోకేష్ బాబు వివిధ దేశాలలో పర్యటించి పరిశ్రమలను పెద్దసంఖ్యలో తీసుకొస్తూ ఐటిరంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు.కూటమి పాలనలో ముమ్ముందు ఏపీ మరింత అభివృద్ధి సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 20 వార్డు అధ్యక్షుడు శ్రీనివాస ఆచారి,ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగం రమేష్,ఉపాధ్యక్షుడు రెడ్డి విజయ్,ఆర్గనైజేషన్ సెక్రటరీ గాయత్రి,బూత్ ఇంచార్జులు పద్మా భాయ్,పవన్,జనరల్ సెక్రటరీ కార్తిక్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





# గొల్లప్రోలు మున్సిపల్ ఎన్నికలపై బీజేపీ కసరత్తు





## 20 వార్డులకు ఆశావహుల జాబితా పరిశీలన.. తొలి విడతగా 10 వార్డుల అభ్యర్థుల పేర్ల నమోదు

**కాకినాడ జిల్లా ( ప్రజా సీమ )**

గొల్లప్రోలు లో రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా గొల్లప్రోలు పట్టణంలోని బీజేపీ కార్యాలయం వద్ద మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహుల జాబితాను పరిశీలించారు .పట్టణ బీజేపీ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జిల్లా ఇన్‌చార్జి ఆకుల శ్రీధర్, రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జిలు, రాష్ట్ర కార్యదర్శులు, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మల దత్తు, జిల్లా ఇన్‌చార్జిలు మాలకొండయ్య, దాట్ల సూర్య నారాయణరాజు, రంబాల వెంకటేశ్వరరావు, అసెంబ్లీ నియోజకవర్గ బీఎల్‌ఏ గండికొండలరావు తదితరులు పాల్గొన్నారు.గొల్లప్రోలు మున్సిపాలిటీలోని మొత్తం 20 వార్డులకు సంబంధించి పోటీ చేసేందుకు ముందుకు వచ్చిన ఆశావహుల పేర్లను నాయకులు పరిశీలించారు. తొలి విడతగా 10 వార్డులకు పోటీ చేయనున్న ఆశావహుల పేర్లను నమోదు చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. మిగిలిన వార్డుల ఆశావహుల వివరాలను కూడా పరిశీలించి రాష్ట్ర పార్టీకి అందజేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌చార్జి బుర్రి మురళి, జిల్లా ఎలక్షన్ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఘంటసాల గోవింద్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరమోహన్‌రావు, బుర్రి మురళీధరరావు తదితరులతో పాటు గొల్లప్రోలు బీజేపీ నాయకులు కర్రి సత్యనారాయణ, పడాల శ్రీను, తంగెళ్ల బాబురావు, చీపురు భాస్కరరావు, వియ్యపు రాములు, కాకి వరలక్ష్మి, ముడదా మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న నేస్తం నిధులు జమ.. కలకడలో కృతజ్ఞతా సంబరాలు..

## నేతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట..

**కలకడ ప్రజాసీమ:**

కూటమి ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 'నేతన్న నేస్తం' పథకం నిధులను అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడంపై కలకడ మండలం కోన పంచాయతీ కేంద్రంలో బుధవారం కృతజ్ఞతా సంబరాలు ఘనంగా నిర్వహించారు.రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి శిబ్బాల చంద్రమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా శిబ్బాల చంద్రమోహన్, మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ బరకం శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ గుదిటి త్యాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి చేనేత కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. పీలేరు నియోజకవర్గ అభివృద్ధితో పాటు చేనేత రంగం అభివృద్ధికి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని నాయకులు తెలిపారు. మగ్గాల ఆధునీకరణ, నూలు సబ్సిడీ, చేనేత కార్మికులకు ఉపాధి, మార్కెటింగ్ సదుపాయాల కల్పనకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని చేనేత కార్మికులు తమ వృత్తి అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీజేపీ నేత శ్రీనివాసులు రెడ్డి, సాధు రామాంజులు, చెంగల శివశంకర్, మడక చౌడప్ప, గుదటి గురుస్వామి, రామకృష్ణ, రెడ్డప్ప, బాలయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరం ఉండాలి

## - బి.టి కాలేజ్ ప్రిన్సిపల్ గుత్తా గిరిబాబు సూచనలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల మరియు ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం ప్రతినిధులు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య పరమైన, వ్యక్తిత్వపరమైన,సామాజికపరమైన అనర్థాలను విద్యార్థులకు వివరించి చెప్పారు.అందువల్ల విద్యార్థులు మత్తుపదార్థాలు జోలికి పోవద్దని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం ప్రతినిధులు హాజరై విద్యార్థులు మరియు సిబ్బంది చేత నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# తాటిపర్తి పుంత రోడ్డులో రోడ్డు ప్రమాదం

## -చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కాకినాడ జిల్లా(ప్రజా సీమ )**

గొల్లప్రోలు: తాటిపర్తి పుంత రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. తాటిపర్తి గ్రామానికి చెందిన పొన్నాడ కేశవ్ (47), నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. పిఠాపురంలోని ఓ సెల్‌ఫోన్ షాపులో పనిచేస్తున్నాడు.ఈ నెల 11వ తేదీ ఉదయం సుమారు 9.25 గంటల సమయంలో కేశవ్ మోటార్‌సైకిల్‌పై తాటిపర్తి పుంత రోడ్డు మీదుగా పిఠాపురం వెళ్తుండగా కోళ్లఫారం సమీపంలో ప్రమాదం జరిగింది. పిఠాపురం--కాకినాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-216) నుంచి తాటిపర్తి వైపు వస్తున్న అశోక్ లేలాండ్ బడా దోస్త్ వ్యాన్‌ను డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ హారన్ కొట్టకుండా ఎదురుగా వస్తున్న కేశవ్ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ప్రమాదంలో కేశవ్ మోటార్‌సైకిల్‌తో సహా రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర రక్తగాయం, శరీరంపై రాపిడి గాయాలు అయ్యాయి. స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్‌లో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో అదే రోజు రాత్రి సుమారు 11.30 గంటలకు కేశవ్ మృతి చెందాడు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనపై గొల్లప్రోలు ఏఎస్సై కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించారు. గొల్లప్రోలు ఎస్‌ఐ దర్యాప్తు చేస్తున్నారు.




# ఇంటింటికి తెలుగుదేశం

## డోర్,టుడోర్ లో పాల్గొన్న కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు

**పుల్లంపేట,(ప్రజా సీమ)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి గారి ఆదేశాల మేరకు పుల్లంపేట మండలం నాగులపురిగట్టులో టి.డి.పి అధ్యక్షుడు కాపెర్ల.చంద్రశేఖర్ నాయుడు, మాజీ అధ్యక్షులుకేశినేని నారాయణ నాయుడు,సింగం ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి తెలియజేసి మంచి ప్రభుత్వానికి అండదండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బొగ్గడి రామచంద్ర రెడ్డి,పోలు ప్రేమకుమార్, కోనంకి నారాయణ,ఓలేటి వెంకట్, కావుటూరు నాగేశ్వర్ నాయుడు,నరసాపురం సుబ్బన్న,కుప్పాల రామకృష్ణయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గొల్లప్రోలులో మున్సిపల్ కమిషనర్, జనసేన నేతల సంయుక్త పర్యటన

## -వార్డు సమస్యలపై ఆకస్మిక తనిఖీ లిన్యూ కాలనీలో వాటర్ ట్యాంక్ పనుల పరిశీలన

## కణం గారి తోటలో రోడ్లు, డ్రైనేజీల తనిఖీప్రజల ఫిర్యాదుతో తక్షణమే వీధిలైట్ల ఏర్పాటుకు కమిషనర్ ఆదేశం

**కాకినాడ జిల్లా ( ప్రజా సీమ )**

గొల్లప్రోలు లో బుధవారం మున్సిపల్ కమిషనర్ దివిజ సంపత్తి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు వార్డ్ ఇన్చార్జులు సంయుక్తంగా విస్తృత పర్యటన చేపట్టారు. స్థానిక న్యూ కాలనీ, పర్యటించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ముందుగా న్యూ కాలనీలో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పనులను కమిషనర్ దివిజ సంపత్తి, జనసేన నేత మామిడాల సూరిబాబులు పరిశీలించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ఈ పనులను ఎంతవరకు పూర్తి చేశారనే వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కర్ణం గారి తోట ఏరియాలోని పలు వీధుల్లో వారు పర్యటించారు. అక్కడ ఉన్న రోడ్ల పరిస్థితిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీలు పూడిక తీయకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోతోందని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని స్థానికులు వారి దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్, డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేయాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

పర్యటనలో భాగంగా కర్ణం గారి తోట నివాసితులు తమ వీధిలో లైట్లు వెలగడం లేదని, రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కమిషనర్ దివిజ సంపత్తి, సూరిబాబులకు వివరించారు. ప్రజల సమస్యపై కమిషనర్ తక్షణమే స్పందించారు. వెంటనే మున్సిపల్ విద్యుత్ విభాగానికి చెందిన సిబ్బందిని అక్కడికక్కడే ఫోన్ ద్వారా రప్పించారు. వీధిలైట్ల సమస్యను వెంటనే పరిష్కరించి, కొత్త లైట్లను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వీధి లైట్లు ఎక్కడైనా వెలగడం లేదని నాకు కంప్లైంట్ మరోసారి నా దృష్టికి వస్తే సహించేది లేదని వెంటనే విధులు నుండి తొలగిస్తామని హెచ్చరించారు. కమిషనర్ తక్షణ ర్ణయం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలతో ముఖాముఖిఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, జనసేన పట్టణ అధ్యక్షుడు ప్రజలతో కాసేపు ముచ్చటించారు. వార్డుల్లో ఇంకా ఏవైనా తాగునీరు, పారిశుధ్యం, రహదారుల సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాథమిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులు, స్థానిక సహకారంతో గొల్లప్రోలును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని జనసేన నేత మామిడాల సూరిబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పర్యటనలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, బస చిట్టిబాబు, బలిరెడ్డి గంగ బాబు, పర్ల రాజా, గరగ తాతాజీ, మొగిలి వీరబాబు అరిపి శీను, నందిపు రామ కృష్ణ, పిడక బాబురావు, రెడ్డి వీరస్వామి, బలిరెడ్డి నాని బాబు, ఆకుల లోవరాజు, పేకేటి సుబ్రహ్మణ్యం బస్సా కామరాజుమొగిలి రాము పాల్గొన్నారు



ప్రజాసీమ

# 4న వస్తోన్న క్రైమ్ థ్రిల్లర్ మిర్జాపూర్ మూవీ

భారతీయ ఓటీటీ చరిత్రలో సంచలనం సృష్టించడంతో పాటు అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ఎమ్‌జీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై రితేష్ సిధ్వాని, ఫర్హాన్ అక్తర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రానికి గుర్‌మీత్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా, సిరీస్‌లో అదరగొట్టిన ప్రధాన నటీనటులందరూ మళ్లీ పెద్ద తెరపై తమ విశ్వరూపం చూపించడానికి వస్తున్నారు. 'సింహాసనం అనేది రాజకీయాల ద్వారా రాదు, అలా అని వంశపారంపర్యంగానూ రాదు? కేవలం బాహుబలం ఉంటేనే సింహాసనం దక్కుతుంది అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటుంది. ఓటీటీలో వెబ్ సిరీస్‌గా ప్రేక్షకులను అలరించిన ఈ నేర ప్రపంచాన్ని, మరింత భారీ హంగులతో, అత్యున్నత నిర్మాణ విలువలతో వెండితెర కోసం మలిచారు. గతంలో సిరీస్‌లో మరణించినట్లు చూపించిన మున్నా భయ్యా (దివ్యేందు) పాత్ర ఈ చిత్రంలో మళ్లీ రీఎంట్రీ ఇస్తుండటం అభిమానులకు అసలైన విందుగా మారనుంది. ఇక మిర్జాపూర్ సింహాసనం కోసం జరిగే పోరులో కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డూ పండిట్ (అలీ ఫజల్) మరియు మున్నా భయ్యా మధ్య జరిగే రక్తపాతంతో కూడిన పోరాటం ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, దివ్యేందులతో పాటు శ్వేతా త్రిపాఠి, రసికా దుగ్గల్, అభిషేక్ బెనర్జీ, జితేంద్ర కుమార్, రవి కిషన్ మరియు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# ఇక సినిమాల్లో అవకాశాలు రావనుకున్నా




నటి సమంత 'మా ఇంటి బంగారం'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. యాక్షన్ సినిమాల్లో నటించడం అంత సులభమైన విషయం కాదన్నారు. సొంతంగా సినిమాలు నిర్మించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మాణ రంగం తనకిచ్చిన సృజనాత్మక స్వేచ్ఛ.. నటన ఇవ్వలేదని తెలిపారు. మయోసైటిస్ వచ్చిందని తెలిసినప్పుడు ఓ ఆలోచన నన్ను కలవరపెట్టింది. ఇక సినిమాలోకి తీసుకోవడానికి నిర్మాతలు ఆలోచిస్తారేమోనని భయపడ్డాను. కానీ, ఇప్పుడు నేనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సినిమాలు నిర్మిస్తున్నాను. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాను. చిత్ర పరిశ్రమలో కొనసాగుతూనే కెమెరా ముందు కాకుండా వెనక కూడా నాకు నచ్చిన పనులు చేస్తున్నాను' అని అన్నారు. యాక్షన్ పాత్రల గురించి సమంత మాట్లాడుతూ, 'ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ బన్నీ సిరీస్‌లలో నేను చేసిన యాక్షన్ సీన్లకు మంచి స్పందన రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అమ్మాయిలు యాక్షన్ సన్నివేశాలు చేస్తే ప్రేక్షకులు అంత సులభంగా అంగీకరించరు. ఆ ధోరణిని తీసివేయాలనుకుంటున్నా. హీరోయిన్స్ కూడా అన్ని చేయగలరని నిరూపించాలని అనుకుంటున్నా. సినిమాలో దెబ్బలు తింటూ, ఫైట్స్ చేయడం నాకెంతో ఉత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు.

# మలయాళంలోనూ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీ వసంత్



కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చి, సౌత్ ఇండియా మొత్తాన్ని తన నటనతో, క్యూట్ లుక్స్‌తో

ఆకట్టుకుంటోంది రుక్మిణీ వసంత్. ఇప్పటికే కన్నడ, తమిళం, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఈ భామ ఇప్పుడు మలయాళ చిత్రసీమలోకి అడుగుపెడుతోంది. మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ సరసన కథానాయికగా రుక్మిణి ఎంపికైంది. 'జయ జయ జయ జయ హే' వంటి సెన్సేషనల్ హిట్‌ను అందించిన దర్శకుడు నషిద్ ఫామి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఒక్క మలయాళం మాత్రమే కాదు ప్రస్తుతం సౌత్ లోని బడా ప్రాజెక్టులన్నీ రుక్మిణీ వసంత్ డైరీలోనే ఉన్నాయి. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్' లో రుక్మిణి కీలక పాత్ర పోషిస్తోంది. దీనికి తోడు టాలీవుడ్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న 'డ్రాగన్' మూవీలోనూ రుక్మిణి కథానాయికగా నటిస్తోంది. ఈ బ్యాక్-టు-బ్యాక్ పాన్ ఇండియా ప్రాజెక్టులతో రుక్మిణీ వసంత్ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇదిలా ఉంటే ఇప్పుడు టాలీవుడ్ వర్గాల్లో మరో మైండ్ బ్లోయింగ్ న్యూస్ హల్‌చల్ చేస్తోంది. రామ్ చరణ్, డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ లో కథానాయికగా రుక్మిణీ వసంత్ పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఇది గనుక అధికారికంగా ఖరారైతే రామ్ చరణ్ ? రుక్మిణీల ఫస్ట్ కాంబినేషన్‌గా ఇది సరికొత్త రికార్డులను క్రియేట్ చేయడం ఖాయం. భాషతో సంబంధం లేకుండా లక్కీ చార్మ్‌గా మారిన రుక్మిణీ వసంత్ రాబోయే రోజుల్లో సౌత్ లేడీ సూపర్ స్టార్‌గా నిలిచినా ఆశ్చర్యం లేదంటున్నారు సినీ విశ్లేషకులు.

## అసభ్యకరమైన పోస్టులు తొలగించండి

# జాన్వీ కపూర్

## పిటిషన్‌పై కోర్టు ఆదేశం



ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, ఎఐ ద్వారా సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూప్ జైరామ్ భంభాని కీలక ఆదేశాలు జారీ చేశారు. అసభ్యకరంగా ఉన్న కంటెంట్‌ను, అలాగే ఎవరైనా ఆమె పేరును వాణిజ్యపరంగా దుర్వినియోగం చేస్తుంటే ఆ పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పర్సనాలిటీ రైట్స్ అనే భావనకు ఒక సరైన హద్దు ఉండాలని, సెలబ్రిటీల హక్కులను రక్షించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అన్ని ఫ్యాన్ పేజీలపై ఒకేసారి నిషేధం విధించలేమని కోర్టు పేర్కొంది. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా డబ్బు సంపాదనే లక్ష్యంగా ఎవరైనా ఆమె ఫొటోలను వాడితే వాటిని తొలగించాలని, అలా కాకుండా కొందరు వ్యంగ్యంగా లేదా విమర్శనాత్మక ధోరణిలో కూడా పోస్టులు చేసే అవకాశం ఉందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఈ కేసులో మెటా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తరఫున ఇప్పటికే 4,000కు పైగా యూఆర్‌ఎల్‌లను సమర్పించారని, అయితే ఆ కంటెంట్ అంతా ఒకేలా అభ్యంతరకరంగా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో, ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటెంట్‌ను స్పష్టమైన వర్గాలుగా విభజించి తదుపరి విచారణకు కోర్టు ముందుంచాలని పిటిషనర్ తరఫు న్యాయ వాదిని న్యాయమూర్తి ఆదేశించారు. గతంలో కూడా పలువురు ప్రముఖ నటీనటులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

# మిస్సింగ్ మేఘన..పిల్ల పిల్ల సాంగ్ రిలీజ్




టాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో ప్రయోగాత్మక చిత్రాలతో పాటు సరికొత్త కథాంశాలతో ప్రేక్షకులను అలరించేందుకు వస్తోన్న తాజా థ్రిల్లర్ చిత్రం 'మిస్సింగ్ మేఘన'. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు మరింత జోరందుకున్నాయి. సినిమాలోని ఫస్ట్ సింగిల్ అయిన 'పిల్ల పిల్ల పిల్ల' లిరికల్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను టాలీవుడ్ ప్రముఖ లెజెండరీ ప్రొడ్యూసర్ సురేష్ బాబు ప్రారంభించారు. రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన ఈ వేడుకకు నైపుణ్యం కలిగిన సినీ ప్రముఖులు, చిత్ర యూనిట్ సభ్యులు మరియు నిర్మాత బెక్కం వేణుగోపాల్ హాజరయ్యారు. సురేష్ బాబు తన హ్యాండ్‌తో పాటను విడుదల చేసి చిత్ర బృందానికి ఘన విజయం సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ, సురేష్ ప్రొడక్షన్స్ కి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్న ప్రత్యేక స్థానం గురించి కొనియాడారు.

# గతంలో జరిగిన తప్పులకు క్షమించండి

## డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో జానీమాస్టర్

తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్‌తో తలెత్తిన విభేదాలు మరియు వివాదాల పట్ల జానీ మాస్టర్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. గత కాలపు పొరపాట్లను పక్కనపెట్టి మళ్లీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకున్నామని, కొంతకాలం అసోసియేషన్‌కు దూరంగా ఉన్నప్పటికీ మళ్లీ అందరితో కలిసి పనిచేసేందుకు వచ్చానని ఆయన స్పష్టం చేశారు. ఇకపై అందరం ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిర్మాతలు ఇచ్చే పారితోషికాలు డ్యాన్సర్లకు పూర్తిగా అందడం లేదనే తీవ్ర ఆవేదనతోనే గతంలో తాను మాట్లాడాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇదే అంశంపై మెగాస్టార్ చిరంజీవిని కలిసినప్పుడు, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో తన మాటల ద్వారా ఎవరికైనా మనస్తాపం కలిగి ఉంటే, లేదా తెలిసీ తెలియక ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని ఇండస్ట్రీ పెద్దలను జానీ మాస్టర్ కోరారు. తండ్రి కోప్పడినా చివరికి పిల్లలను దగ్గరకు తీసుకున్నట్లే, సినీ పరిశ్రమ పెద్దలు మరియు నిర్మాతల మండలి డ్యాన్సర్ల అసోసియేషన్‌ను కలుపుకొని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma